# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక


## మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమన్న కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఆగస్టు 8 (నమస్తే ఉదయం):** మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను తీసివేస్తే... తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో తాను వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ల అంశాన్ని తొలగిస్తే, తాను స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలతో మాట్లాడతానని కిషన్ రెడ్డి చెప్పారు. బీసీ రిజర్వేషన్లతో ముస్లింలను ఎలా ముడిపెడతారని ప్రశ్నించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించుకోవాలని సూచించారు. అసదుద్దీన్ ఒవైసీ, అజారుద్దీన్, షబ్బీర్ అలీ వంటి వారు బీసీలు ఎలా అవుతారని ప్రశ్నించారు.


సంపుటి: 2 | సంచిక: 354 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శుక్రవారం 8 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




## ఈసీపై రాహుల్ సంచలన ఆరోపణలు

### ఈసీ, బీజేపీ కుమ్మక్కయ్యాయన్న రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 7 (నమస్తే ఉదయం)**

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)పై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఈసీ ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే సంస్థగా కాకుండా, దాన్ని ఓ క్రమపద్ధతిలో కూల్చివేయడానికి సహకరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. బీజేపీతో ఈసీ కుమ్మక్కై ఎన్నికల ప్రక్రియను పూర్తిగా తారుమారు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ధ్వజమెత్తారు. ఎన్నికల

..మిగతా 2లో

## బీసీ బిల్లును వెంటనే ఆమోదించండి

### చిత్తశుద్ధిని నిరూపించుకోండి
### 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్
### రాష్ట్రపతిని నేరుగా కలిసి విన్నవిస్తాం
### బీజేపీ, బీఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు
### మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఆగస్టు 7 (నమస్తే ఉదయం)**



బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల ప్రక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించకపోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటామన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.



### తెలంగాణ విద్యారంగం

## అభివృద్ధికి కృషి

### సీఎం రేవంత్‌తో అమిటీ వర్సిటీ ఛాన్సలర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 7 (నమస్తే ఉదయం)**

తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ-యూనివర్సిటీ ఛాన్సలర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డిని అమిటీ-యూనివర్సిటీ- ఛాన్సలర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ- ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్సలర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ-తో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాముల వుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీ-కి మంచి పేరు ఉందని.... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహాన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ-యూనివర్సిటీ- ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.

### వర్షాలతో జంట జలాశయాలకు

## జలకళ

### క్రమంగా చేరుతున్న వరద నీరు
### హిమాయత్ సాగర్ రిజర్వాయర్ ఒక గేట్ అడుగు మేర ఎత్తివేత
### మూసీ నదిలోకి 339 క్యూసెక్కుల వరద నీరు విడుదలలి
### అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎండీ అశోక్ రెడ్డి సూచన
### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
### హిమాయత్ సాగర్ గేటు ను తెరిచిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



హిమాయత్ సాగర్ రిజర్వాయర్ గేటు ఎత్తిన జలమండలి అధికారులు

బండ్లగూడ, ఆగస్టు 7(నమస్తే ఉదయం) రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సూచించారు. కొన్ని రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ కు వరద నీరు వస్తోంది. దీంతో హిమాయత్ సాగర్ రిజర్వాయర్ ఒక గేట్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను నేడు (గురు వారం) రాత్రి 10 గంటలకు ఎత్తారు. రిజర్వాయర్ ఒక్క గేటును ఒక ఫీటు మేర ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం హిమాయత్ సాగర్ కు 1000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో రాగా.. 339 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉంది. జలాశయాల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసినందున ఎండీ అశోక్ రెడ్డి సంబంధిత జలమండలి అధికారులతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిపాలనా యంత్రాంగాలు, హైడ్రా, జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులతో సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

**హిమాయత్ సాగర్ రిజర్వాయర్ వివరాలు:**

పూర్తి స్థాయి నీటి మట్టం : 1763.50 అడుగులు
ప్రస్తుత నీటి స్థాయి : 1762.70 అడుగులు
రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం : 2.970 టీఎంసీలు
ప్రస్తుత సామర్థ్యం : 2.734 టీఎంసీలు
ఇన్ ఫ్లో : 1000 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 339 క్యూసెక్కులు
మొత్తం గేట్ల సంఖ్య : 17
ఎత్తిన గేట్ల సంఖ్య : 01



### భారీ వర్షాల పట్ల లోతట్టు ప్రాంత ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి

రంగారెడ్డి : ఆగష్టు 7 (నమస్తే ఉదయం) రానున్న మరో 24 గంటలు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో పాటు ఆరంజ్ అలర్ట్ జారీ చేయడంతో రంగారెడ్డి జిల్లా ప్రజలతోపాటు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షం కురిసిన, ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులతో పాటు స్థానికంగా ఉండే పార్టీ నాయకులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నేటి రాత్రి అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, ప్రధానంగా వృద్ధులు చిన్నపిల్లలను వర్షం పడుతున్న సమయంలో బయటకు వెళ్ళనీయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సబితా రెడ్డి కోరారు. గత సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రహదారులన్నీ జలమయమయ్యాయని, డ్రైనేజీలన్ని పొంగిపొర్లు మురుగునీరు ఏరులై పారుతోందని , ఇప్పటికే లోతట్టు ప్రాంతాలు పూర్తిగా వరద నీటితో నిండిపోయాయని సంబంధిత అధికారులు వెను వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. రానున్న మరో 24 గంటలు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు.



వరద నీరు భారీగా వచ్చిన లోతట్టు ప్రాంతాలు మునిగిన ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తమవంతుగా స్థానిక ప్రజలు కూడా సమాచారం అందించి విపత్తుల నుంచి తమను తాము కాపాడుకోవాలని సూచించారు.

### బీసీ రిజర్వేషన్ల కోసం

## తుదివరకు పోరాడుతాం

### కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం
### మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



2

# కేంద్రం నిధులతోనే పంచాయతీలు మున్సిపాలిటీల అభివృద్ధి

**వలస వచ్చిన నేతలకు కుర్చీల కొట్లాట తప్ప అభివృద్ధిపై ధ్యాస లేదు.**
**రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల కన్వీనర్ బిజెపి పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్**



మహేశ్వరం, ఆగస్టు 7, (నమస్తే ఉదయం) రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: వలస వచ్చిన నేతలకు కుర్చీల కొట్లాట తప్ప మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై ధ్యాస లేదని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల కన్వీనర్, నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మండిపడ్డారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు టి. యాదీష్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధిలో పరుగులు పెడుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయంతోనే గ్రామాలు మున్సిపాలిటీలు, పట్టణాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని ఆయన తెలిపారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ లాడ్స్ నిధులతో కందుకూరు, మహేశ్వరం మండలానికి ఒక కోటి 25 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో రాచులూరు, పటేల్ గూడా, కొంగరకలాన్ మీర్ ఖాన్ పేట వరకు 62 కోట్లతో పనులను పూర్తి చేయబోతున్నామని అన్నారు. నియోజకవర్గం లో బిజెపి పార్టీ ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తుంటే కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుర్చీ కోసం కొట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. వలస వచ్చిన నాయకులు తమ వ్యక్తిగత రాజకీయ కక్షల కోసం ఈ ప్రాంత కార్యకర్తలను బలి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒక కోటి 52 లక్షల ఎన్ ఆర్ జి ఎస్ నిధులను జిల్లా ఇన్చార్జి మంత్రి ఆపడం విడ్డూరంగా ఉందని ఆయన తెలిపారు. ఆనిధులు మంజూరు అయితే బిజెపి పార్టీకి మంచి పేరు వస్తుందనే సాకుతోనే నిధులను ఆపారని ఆయన మండిపడ్డారు. నియోజకవర్గం లో ఎన్నో భూములు, చెరువులు, కబ్జాలకు గురవుతున్నాయని వాటిపైన స్పందించాలని ఆయన హితవు పలికారు. నియోజకవర్గంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై, మదర్సాలపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కిసాన్ మోర్చ సభ్యులు బస్వ పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, పార్లమెంట్ కో-కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, సీనియర్ నాయకులు పంతు నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రావణ్, మాజీ సర్పంచ్ రఘుపతి గౌడ్, నాయకులు శ్రీరాములు యాదవ్, రఘువీర్, పరమేష్,




## పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించిన విద్యార్థులు

గద్వాల జిల్లా ప్రతినిధి (శాంతినగర్) వడ్డేపల్లి మండలంలోని శాంతినగర్ లో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయంగా రాఖీలను తయారు చేసి ముందస్తుగా రాఖీ వేడుకలు జరుపుకున్నారు. అన్నదమ్ములు, అక్కాచెల్లెల అనుబంధం ప్రతీక రాఖీ పౌర్ణమి.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీ కడుతూ,నీవు నాకూ రక్ష,నేను నీకు రక్ష అంటూ రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వెంకట నర్సమ్మ మాట్లాడుతూ " రాఖీ పండుగ పాఠశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థులలో సోదర భావం భావం అలవరచు కుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపధ్యాయినిలు కె విజయ, లక్ష్మి, ఓ విజయ లక్ష్మి పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్



కేటి దొడ్డి, ఆగస్టు 7(నమస్తే ఉదయం) కేటిదొడ్డి మండల పరిధిలోని చింతలకుంట గ్రామంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా మారింది. ఈ విద్యుత్ ట్రాన్స్ఫారంకు ఎర్త్ లేకపోవడంతో మేత మేయడానికి వెళ్తున్న మూగజీవాలు విద్యుత్ షాక్ గురై మృతి చెందుతున్నాయి. ట్రాన్సఫార్మర్ కు ఎర్త్ లేకపోవడంతో గృహపకరణాలు కరెంట్ షాక్ కొడుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకొని ఈ విద్యుత్ ట్రాన్స్ఫారం కు ఎర్త్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ శాఖ అవినీతి తిమింగలం



అలంపూర్ టౌన్ , అగస్టు 7(నమస్తే ఉదయం) ఇరిగేషన్ శాఖకు చెందిన శాఖ మరొక అవినీతి మింగడం ఏసీబీ అధికారులు వేసిన వలలో చిక్కుకున్నాడు. రెండు రోజుల క్రితమే మహబూబ్ నగర్ ఇరిగేషన్ శాఖ ఏఈ ఒకరు ఏసీబీకి చిక్కగా గురువారం అలంపూర్ ఇరిగేషన్ డీఈ శ్రీకాంత్ నాయుడు ఆర్డీఎస్ కార్యాలయంలో కాంట్రాక్టర్ నుంచి రూ.11వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డాడు. ఎందుకు సంబంధించిన వివరాల ప్రకారం.. మూడు లక్షల రూపాయల కాంట్రాక్టు పనులకు సంబంధించి ఎం బి చేయడానికి డీఈ రూ. 12 వేలు లంచం డిమాండ్ చేసి.. 11000 ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సార్ పనులలో నష్టం వచ్చింది డబ్బులు ఇవ్వలేము అని చెప్పినప్పటికీ తప్పనిసరిగా మాకు మూడు శాతం కమిషన్ ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశాడు. దీంతో కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఈ మేరకు ఏసీబీ మహబూబ్ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో వారి బృందం డి కాంట్రాక్టర్ నుంచి డబ్బులు తీసుకుంటుండగా పట్టుకుని కేసు నమోదు చేశారు.



బ్యాంకు సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా అందిస్తున్న వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలి: ఆర్.బి.ఐ

**చీఫ్ జనరల్ మేనేజర్(అంబుడ్స్ మెన్) ఎస్.సుబ్బయ్య**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7(నమస్తే ఉదయం) పట్టణంలోని ఎం ఏ ఎల్ డి ప్రభుత్వ డిగ్రి కళాశాల లో గురువారం జనసురక్ష అవగాహన క్యాంపెన్ సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్(అంబుడ్స్ మెన్) ఎస్.సుబ్బయ్య,హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్బీఐ సిజిఎం(అంబుడ్స్ మెన్) సుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా అందిస్తున్న వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలి అని అన్నారు. అలాగే ప్రతి ఖాతాదారుడు తప్పకుండా మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్ నెట్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు.అలాగే ప్రస్తుతం నిర్వహిస్తున్న జన సురక్ష క్యాంపెన్ లో భాగంగా ప్రతి ఖాతాదారుడు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమ, ప్రధానమంత్రి సురక్ష ,ఆటల పెన్షన్ యోజన వంటి పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎల్డిఓ కిరణ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కూడా సైబర్ నేరల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఖాతాదారుడు పిర్యాదు పరిష్కార వ్యవస్థ గురించి తెలుసుకోవాలని, తమకు ఎదురు అయ్యే సమస్యలను పరిష్కరించుకోవలని అన్నారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కాలందర్ భాష మాట్లాడుతూ... పిల్లలు చిన్నప్పటి నుండి పొదుపు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అలాగే భవిష్యత్ అవరాలను దృష్టిలో ఉంచుకుని ఖర్చులు చేయాలని అన్నారు. డిపార్ట్మెంట్ హెడ్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ... విద్యార్థులు బ్యాంకింగ్ సేవలపై అవగాహనతో భవిష్యత్ లక్ష్యాలను నిర్ణయించుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఓ చేతన్, ఎల్డియం శ్రీనివాసరావు,ఎస్ఎస్టి డైరెక్టర్ ఆంజనేయులు,బ్యాంక్ మేనేజర్ రామ మూర్తి, అధికారులు భరత్, డిస్టిక్ కోఆర్డినేటర్ శేఖర్,లక్ష్మణ రాజు,పరుష,ప్రతాప్,రామాంజనేయులు, ప్రకాష్,విరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

**న్యూఢిల్లీ, ఆగస్టు 7 (నమస్తే ఉదయం)**

బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో ఢిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సమగ్ర కులగణ సర్వేను పకడ్బందీగా నిర్వహించామని చెప్పారు. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారని కిషన్ రెడ్డి అన్నారు.

## స్కూల్ బస్సులను తనిఖీ చేసిన ఎంఈఓ




కేటి దొడ్డి, ఆగస్టు 7(నమస్తే ఉదయం) కేటిదొడ్డి మండలం నందిన్నెలోని ఓ ప్రైవేటు పాఠశాలను ఎంఈఓ వెంకటేశ్వర రావు గురువారం తనిఖీ చేశారు. బస్సులకు సంబంధించిన రికార్డ్స్ లను తనిఖీ చేశారు. బస్సు డ్రైవర్లు, స్కూల్ యాజమాన్యాలకు కొన్ని సూచనలు చేశారు. బస్సులకు సంబంధించిన రికార్డ్స్ అన్నీ కూడా అప్డేట్ లో ఉండాలని, డ్రైవర్లు యూనిఫామ్ కలిగి ఉండి పిల్లల పట్ల మర్యాదగా ఉండాలన్నారు. పిల్లల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం నందిన్నె, గువ్వలదిన్నె, వాగుతండా, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. మధ్యాహ్నభోజనం, విద్యార్థుల అటెండెన్స్, ఉపాధ్యాయుల అటెండెన్స్ క్రమం తప్పకుండ నమోదు చేయాలనీ హెచ్ఎం లకు సూచనలు ఇచ్చారు. ఆయన వెంటా సీఆర్పీ లు యుగేందర్, శివరాజు పాపయ్య, కె. అనిత, జ్యోతి, గీతాంజలి పాల్గొన్నారు.

## ఈసీపై రాహుల్ సంచలన ఆరోపణలు

**మొదటి పేజీ తరువాయి...**



ప్రక్రియ, ఓటర్ల జాబితా విశ్వసనీయతపై ఆయన తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. "అసలు ఓటర్ల జాబితా కచ్చితంగా ఉందా? సరైన వ్యక్తులు ఓటు వేయగలుగుతున్నారా? ప్రజల్లో తీవ్రమైన అనుమానాలు ఉన్నాయి, వాటికి బలమైన కారణాలు కూడా ఉన్నాయి" అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల వ్యవధిలో ఏకంగా కోటి మంది కొత్త ఓటర్లు ఎలా పెరిగారని ఆయన ప్రశ్నించారు. "లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మేము ఘన విజయం సాధించాం. కానీ కొన్ని నెలల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తుడిచిపెట్టుకుపోయాం. ఈ మధ్యలో కోటి మంది కొత్త ఓటర్లు పుట్టుకొచ్చారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఈసీని కోరినా వారి నుంచి సమాధానం లేదు" అని ఆయన పేర్కొన్నారు.

అంతేకాకుండా, హర్యానా, మధ్యప్రదేశ్‌లలో ఒపీనియన్ పోల్స్‌కు, తమ అంతర్గత సర్వేలకు, వాస్తవ ఫలితాలకు మధ్య భారీ వ్యత్యాసం ఉందని, ఫలితాలను ముందుగానే నిర్దేశించినట్లుగా ఉందని రాహుల్ ఆరోపించారు. మహారాష్ట్రలో పోలింగ్ కేంద్రాల వద్ద పెద్దగా క్యూలు లేనప్పటికీ, సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ శాతం అమాంతం పెరిగిపోవడం వెనుక ఆంతర్యమేమిటని నిలదీశారు.

విశ్లేషణ కోసం ఓటర్ల జాబితా సాఫ్ట్ కాపీలను ఈసీ ఉద్దేశపూర్వకంగా నిరాకరిస్తోందని, సీసీటీవీ ఫుటేజ్‌ను ధ్వంసం చేస్తోందని రాహుల్ ఆరోపించారు. "ప్రధాని మోదీ కేవలం 25 సీట్ల మెజారిటీతో ఉన్న ప్రధాని. ఆయన అధికారంలో కొనసాగాలంటే 25 సీట్లను దొంగిలిస్తే సరిపోతుంది. అందుకే ఎన్నికల సంఘం నిజాలను కప్పిపుచ్చుతోంది" అని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# విద్యుత్ షాక్ గురై ఆర్టిజన్ మృతి

శంషాబాద్, ఆగస్టు 7(నమస్తే ఉదయం) విద్యుత్ శాఖలో ఆర్టిజన్ గా పనిచేస్తున్న ముదిగిరి అనిల్ విధులు నిర్వహిస్తుండగా గురువారం రాత్రి కురుస్తున్న వర్షాలకు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. అనిల్ శాఖలో 2014లో కాంట్రాక్ట్ ఉద్యోగి గా చేరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం ఆర్టిజన్ గా క్రమబద్ధీకరించింది. ఈ క్రమంలో అనిల్ ఆర్టిజన్ గా ఉద్యోగం ప్రస్తుతం అనిల్ శంషాబాద్ విద్యుత్ సెక్షన్ విధులు నిర్వహిస్తున్నాడు. అయితే సెక్షన్ పరిధిలోని చిన్న గోల్కొండ సంఘీ గూడ లో ఒక వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదును అటెంప్ట్ పనిచేస్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. విద్యుత్ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన మల్లయ్య కుమారుడు ముదిగిరి అనిల్ విద్యుత్ శాఖ శంషాబాద్ సెక్షన్ లో ఆర్టిజన్ గా పనిచేస్తున్నాడు. అనిల్ కు భార్య రజిత, పిల్లలు తేజస్వి, శివ లు ఉన్నారు. విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ పి రత్నాకర్ రావు, శంషాబాద్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రమేష్, సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ బాషా, విద్యుత్ శాఖ హెచ్ 82 యూనియన్ నాయకులు కిరణ్ కుమార్, రాజు, 1104 యూనియన్ నాయకులు శ్రీనివాస్, బాబురావు, నరేందర్ లు చేరుకుని జరిగిన సంఘటన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ... విధి నిర్వహణలో ఉన్న అనిల్





ముదిగిరి అనిల్ (ఫైల్ ఫోటో)

విద్యుత్ షాక్ తో మృతి చెందటం బాధాకరమని ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. యాజమాన్యం అనిల్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. విధి నిర్వహణలో విద్యుత్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమని వారి కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.

# వ్యవసాయంలో బయోటెక్నాలజీ వినియోగం పెరగాలి

### రాష్ట్రస్థాయి వర్క్ షాప్ లో వక్తల ఉద్ఘాటన

బుద్వేల్, ఆగస్టు 7(నమస్తే ఉదయం): వ్యవసాయ రంగంలో బయోటెక్నాలజీ వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పలువురు శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. జన్యుపరివర్తన, జీన్ ఎడిటింగ్ వంటి ఆధునిక పద్ధతులు కీలకంగా ఉంటాయని నిపుణులు వివరించారు. వాతావరణ మార్పులు, తెగుళ్లు, దిగుడబడులు వంటి సమస్యలను వ్యవసాయ రం గం ఎదుర్కొంటున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో గురువారం బయోటెక్నాలజీ సాధనాల వినియోగంపై రాష్ట్ర స్థాయి వర్కాప్ నిర్వహిం చారు. పంటల అభివృద్ధికి బయోటెక్నాలజీ వినియోగం ముఖ్యమైన పురోగతులు అనే శీర్షికతో జరిగిన ఈ సదస్సును వ్యవసాయ విశ్వవిద్యాలయం. బయోటెక్ కన్సార్షియం అఫ్ ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించాయి. ఫెడరేషన్ ఆఫ్ సీడ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా మద్దతు ఇచ్చింది. ఇండియన్ ఇనిసిట్యూట్ అఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఅర్ఆర్) డైరెక్టర్ డాక్టర్



బయోటెక్నాలజీ సదస్సు లో పాల్గొన్న శాస్త్ర వేత్తలు

ఆర్ ఎం సుందరం మాట్లాడుతూ. బయోటెక్నాలజీ, అవిష్కరణలను అగం చేసుకోవడానికి, సమర్ధవంతంగా ప్రజలకు వివరించడానికి, భాధ్యతగా అమలు చేయడానికి అధికారుల నుంచి పాలసీ మేకర్ల వరకు సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ గత కొన్ని దశాబ్దాలుగా వ్యవసాయ ఉత్పాధకతలో పురోగతి సాదించిందన్నారు. అయినా, భవిష్యత్తు అవసరాల కోసం భూమి విస్తీర్ణాన్ని పెంచడం కాకుండ. సాంకేతిక పురోగతిపై దృష్టి పెట్టాలని కోరారు. బయోసీడ్స్ డివిజన్ డీసీఎం శ్రీరాం లిమిటెడ్ డాక్టర్ పరేశ్ వర్మ మాట్లాడుతూ, బయోటెక్నాలజీ అనేది తుది లక్ష్యం కాదన్నారు. కానీ స్థిరమైన వ్యవసాయం సాదించడానికి ముఖ్యమైన మార్గమన్నారు. జన్యు మార్పు ద్వారా తక్కువ ఎరువులు, తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే పంటలు సాధ్యమన్నారు. బయోటెక్ కాన్సార్షియం అఫ్ ఇండియియా లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ విధా అహుజా మాట్లాడుతూ శాస్త్రీయ అభివృద్ధిని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు, రైతు సము దాయాలతో చర్చలు జరుపడం అవసరమని సూచించారు. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఫర్ కాటన్ రీసెర్చ్ మాజీ డైరెక్టర్ డాక్టర్ వైజీ ప్రసాద్ మాట్లాడుతూ, పరిశోధనల నుంచి విస్తరణ సేవల వరకు ఒక సమగ్ర దృక్పథాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. బయోటెక్నాలజీ ని వేరగా చూసినంద మాత్రాన అది ఫలితం ఇవ్వదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, వ్యవసాయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ సీవీ సమీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



రక్షా బంధన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

## రాజేంద్రనగర్‌లో రక్షా భంధన్

రాజేంద్రనగర్, ఆగస్టు 7 (నమస్తే ఉదయం): తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలో గురువారం రక్షాభంధన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీఎస్ఎస్ఈఓ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీ రమేశ్ గౌడ్ మాట్లాడుతూ, రక్తాభంధనం అంటే అన్నా చెల్లెళ్ల అనుబందం అని గుర్తు చేశారు. ఇది పూర్వకాలం నుంచి ఆచరణలో ఉందన్నారు. విద్యార్థులు కన్న తల్లితండ్రుల యొక్క ఆశయాలు, గురువుల ఆశయాలను, నమ్మకాలను నిలబెట్టే విదంగా ఉన్నతమైన చదువులు చదువుని ఉన్నత స్థానంలో నిలబెట్టేందుకు విద్యార్థులు కృషి చేయియాలన్నారు. ఈ కార్యక్రమంలో చందు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ సదస్సును ప్రారంభిస్తున్న డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాష్

## వాతావరణ మార్పులను తట్టుకుని నిలబడే పరిశోధనలు రావాలి : డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాశ్

బుద్వేల్, ఆగస్టు 7(నమస్తే ఉదయం) వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచం తీవ్ర విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటుందని, ఆది పశుపోషణ, డైరీ, జంతువులపై తీవ్ర ప్రభావం చూపుతుందని పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎం. జ్ఞాన ప్రకాశ్ అన్నారు. రాజేంద్రనగర్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ మేనేజ్మెంట్ (మేనేజ్) లో రెండు వారాల పాటు క్లైమెట్ స్మార్ట్ అగ్రికల్చర్ ఇన్ డైరీ, రిలేటెడ్ వాల్యుచేంజ్ అనే అంశంపై అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వశాఖ సహకారంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో ఉగండా దేశానికి చెందిన 20 మంది ఆదికారులు పాల్గొంటున్నారు. ఈ సందర్బంగా డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాశ్ మాట్లాడుతూ, డైరీ ఉత్పత్తులు భారత జీడీపీలో గణనీయమైన వాటా కలిగి ఉందన్నారు. పశుపోషణ రంగంలో పనిచేసే వారికి వాతావరణ మార్పుల పట్ల అవగాహన పెంచడు అత్యం త అవసరమన్నారు. మేనేజ్ డైరెక్టర్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ మాట్లాడుతూ, వాతావరణ మార్పులు కేవలం వ్యవసాయ ఉత్పత్తినే కాదు.. ఉత్పత్తి అనంతరు ప్రక్రియలో, వాల్యూ చేంజ్ అనుబంధ రంగాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. ఈ సవాళ్లను సమర్థవంతం గా ఎదుర్కొవడానికి అవగాహన పెంచడం, జ్ఞానాన్ని పంచుకోవడం అవసరం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మేనేజ్ కు చెందిన డాక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




అవగాహన ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

## గ్రామీణ స్థితి గతులు మెరుగు పరచడానికి కలసి పనిచేద్దాం

బుద్వేల్, ఆగస్టు 7(నమస్తే ఉదయం) : గ్రామీణ అభివృద్ధి కోసం చేపడుతున్న పథకాలు అర్హులకు చేరడానికి ప్రత్యేక కార్యచరణ తో ముందుకు సాగుతున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అండర్ సెక్రటరీ(నైపుణ్యాలు) మేరీ థామస్, మిషన్ మేనేజర్ శశికుమార్ యాదవ్ లు అన్నారు. గురువారం రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్ డీ పీఆర్) లో కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో కొనసాగుతున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డీడీజీ జీకేవై) పథకాన్ని పది రాష్ట్రాలలో ప్రాజెక్టు మూల్యంకనను మెరుగుపరిచి గ్రామీణ యువత, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఎన్ఐఆర్డీ పీఆర్ ల మధ్య అవగాహన ఒప్పందాలు కుదిరాయి. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, గ్రామీణాభివృద్ధి నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టుల మూల్యంకనానికి ప్రామాణిక విధానం మెరుగుపరచడానికి ఈ అవగాహన ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అందులో బాగంగా అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, జమ్ము, కాశ్మీర్, తమిళనాడు, కర్ణాటక, నాగాలాండ్, అస్సాం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికారులు ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్ఐఆర్డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేం ద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.



బోరుకు మోటారు బిగించిన పూర్వ విద్యార్థులు

## బోరుకు మోటారు బిగించిన పూర్వ విద్యార్థులు

బుద్వేల్, ఆగస్టు 7 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1982-83 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారం రోజుల క్రితం స్వంత ఖర్చులతో బోరు వేయాంచారు. ఆ బోరుకు గురువారం మోటారు బిగించారు. బోరుకు మోటారు బిగించిన ఆనందంలో పూర్వ విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం. సుగుణ, ఉపాధ్యాయులు సంతోషంగా గడిపారు. ప్రధానోపాద్యాయురాలు డాక్టర్ ఎం.సుగుణ మాట్లాడుతూ, పాఠశాలలో నీటి సమస్య ఉన్నదని చెప్పగానే 1982-83 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు ముందుకు వచ్చి బోరు వేయించి, మోటారు బిగించారని వారికి విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిజేస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్ధి సంఘం అధ్యక్షుడు మాడిశెట్టి కృష్ణారావు, వై.చిన్మయానందస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాయలంలో నేడు బీసీ సెల్ ఏర్పాటు

బుద్వేల్, ఆగస్టు 7 (నమస్తే ఉదయం) : ఈ నెల 8న ఉదయం 11 గంటలకు రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ను ప్రారంభిం చడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరౌతున్నారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ పాల్గొంటారన్నారు. బీసీ సెల్ కు ఆఫీసర్ ఇంచార్జీగా డాక్టర్ సీహెచ్ దామోదర రాజు వ్యవహరిస్తారన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు ఈ సమావేశానికి తప్పకుండ హాజరవ్వాలన్నారు.







బుద్వేల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్‌లు

## బుద్వేల్ లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్‌లు శంకుస్థాపన

బుద్వేల్, ఆగస్టు 7(నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బుద్వేల్ లో రూ. 78లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ స్థానిక కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ తో కలసి శంకుస్థాపనలు చేశారు. రూ. 59.30లక్షలతో సీసీ రోడ్లు, రూ.18లక్షలతో డ్రైనేజీ పైపు ట్రైన్ పనులు చేపట్టనున్నారు. ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతగా ఉండేట్లు అధికారులు చూడాలన్నారు. ప్రజలు కూడా తమ ప్రాంతాలలో జరుగుతున్న పనులపై పర్యవేక్షణ ఉం చాలన్నారు. వర్షాకాలం నేపధ్యంలో అదికారులు బస్తీలలో పర్యటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె.ఎస్ దయానంద్, నాయకులు కోరని బాల్ రాజ్, బొక్క ప్రభాకర్ రెడ్డి, రగడంపల్లి శ్రావణ్. నందిగామ నర్సింహ్మా, మజ్జిగ నరేశ్ యాదవ్, శ్రీనివాస్, రమాదేవి, పడమటి శ్రీధర్ రెడ్డి , పుంజాల సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, ఆగస్టు 7(నమస్తే ఉదయం) : మైలార్ దేవుపల్లి డివిజన్ పద్మశాలిపురం బస్తీలో రూ.65 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు. జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలసి పనులు జరుగుతన్న ప్రాంతాలకు వెళ్లి పనులలో నాణ్యత ఉందా లేదా అనే విషయమై ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఈ నర్సింహ్మామూర్తి, వర్క్ ఇన్స పెక్టర్ రాహుల్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డ్రామాలొద్దు..డిక్లరేషన్ అమలు చేయండి

### ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ జంతర్ మంతర్ వద్ద ధర్నా..

### రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్



రాజేంద్రనగర్, ఆగస్టు 07 (నమస్తే ఉదయం) బీసీ రిజర్వేషన్లపై డ్రామాలొద్దని..దమ్ముంటే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్ శ్రీధర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు.ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక..బీజేపీని బద్నాం చేస్తామంటే ఊరుకోబోమన్నారు.చిత్తశుద్ధి ఉంటే.. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు పూర్తిగా బీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు డ్రామాలు ఆపాలనన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని..అందుకే బీసీ రిజర్వేషన్ల పేరుతో మరోసారి నాటకాలాడుతోందన్నారు.ఎన్నికలొచ్చిన ప్రతిసారీ..కాంగ్రెస్ ఇలాంటివి ఎత్తులు వేయడం సాధారణమేనని వై.శ్రీధర్ ఎద్దేవా చేశారు.ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నా అందులో భాగమేనన్నారు.అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందన్నారు.తీరా చూస్తే బీసీ బిల్లు పేరుతో అందులో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టాలనుకుంటోందన్నారు.మిగిలిన 32 శాతం రిజర్వేషన్లను మాత్రమే బీసీలకు ఇవ్వాలనుకుంటోందని...వాస్తవానికి మోదీ ప్రభుత్వం ఇప్పటికే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తోందన్నారు.కాంగ్రెస్ తెచ్చిన బీసీ బిల్లు వల్ల బీసీలకు ఒరిగేది 5 శాతం రిజర్వేషన్లు మాత్రమేనని...బీసీ బిల్లు ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమయ్యారని వై.శ్రీధర్‌ఆరోపించారు.అసలు ఇది బీసీ డిక్లరేషన్ కానేకాదని...ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ మాత్రమేనని విమర్శించారు.రాజ్యాంగం మత పరమైన రిజర్వేషన్లకు విరుద్ధమన్నారు.బీసీలకే పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని స్పష్టం చేశారు.




## అసమానతలు తొలగించడానికే గట్ట గల్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు

### ట్రస్ట్ చైర్మన్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్

మహేశ్వరం, ఆగస్టు 7, (నమస్తే ఉదయం) గట్ట గల్ల చారిటబుల్ ట్రస్టు గట్ట గల్ల హంసయ్య ఆశయాల సాధన కోసం పనిచేస్తుందని ట్రస్టు చైర్మన్ గట్టగల్ల ప్రశాంత్ తెలిపారు. అంసయ్య ఉన్నత విద్యలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చేవారని ఆయన గుర్తు చేశారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా తుమ్మలూరు విద్యార్థులకు పదివేల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మారల చంద్రమౌళికి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో తొంట జంగన్న, ముత్యాల రాకేష్, శ్రీకాంత్, కార్తీక్, ఉపాధ్యాయులు మంగ, రమేష్, శ్యామల, బాలస్వామి, జంగయ్య, జ్యోతి, చెన్నయ్య యువత అఖిల్, శివ, శేషు, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాంప్ కార్యాలయంలోకి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలిస్తే ఉద్యమిస్తాం

### బీజేవైఎం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రావణ్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7, (నమస్తే ఉదయం) మహేశ్వరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోకి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలిస్తే బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బీజేవైఎం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రావణ్ హెచ్చరించారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయంలో ఏ ఒక్కరోజు కూడా ప్రజల సమస్యలను వినలేదని ఆయన అన్నారు. ప్రజల అవసరాల కోసం ఉపయోగించే ప్రభుత్వ కార్యాలయాలను సబ్ రిజిస్టర్ కార్యాలయానికి తరలించకుండా నూతన కార్యాలయాన్ని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని నిర్మించలేని దుర్భర పరిస్థితిలో ప్రభుత్వము ఉండడం స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్య, రాఘవేందర్, శివకుమార్, రాజునాయక్, గణేష్ పాల్గొన్నారు.

# "దేశానికి, ధర్మానికి రక్షగా నిలుద్దాం"

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వైభవంగా రక్షాబంధన్ ఉత్సవం..

### నేను మీకు రక్ష, మీరు నాకు రక్ష, మనం దేశానికి ధర్మానికి రక్షగా నిలుద్దాం -డా. మోహనకృష్ణ భార్గవ



శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ ఉత్సవాలు

జనగామ, ఆగష్టు 07 (నమస్తే ఉదయం): జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అన్నా చెల్లెలు, అక్కా తమ్ముల ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు వెల్లివిరిసే విధంగా, సమాజం పట్ల, ధర్మం పట్ల తమ బాధ్యతలను గుర్తు చేసే విధంగా రక్షాబంధన్ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని పురుషులకు రక్షాబంధన నిర్వహించారు. సామూహికంగా మంగళహారతులు పట్టారు. అనంతరం తీపి మిఠాయి పంచుకున్నారు. అనంతరం 'నేను మీకు రక్ష, మీరు నాకు రక్ష, మనందరం దేశానికి, ధర్మానికి, సమాజానికి రక్షణగా నిలుద్దాం' అంటూ సంకల్పం చేసారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ సమాజమే మన కుటుంబంగా భావించి ప్రతీ స్త్రీలో మాతృమూర్తిని, సోదరిని చూసుకోవాలని తద్వారా పరస్పర అనుబంధం, విలువలతో కూడిన సమాజాన్ని నిర్మాణం చేయగలమని, మన బాధ్యత పెరుగుతుందని అన్నారు. లవ్ జీహాద్ వంటి కుట్రల్లో చిక్కకుండా మన ఆడపడుచులను కాపాడుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు ఎదుర్కుంటున్న సమస్యల నివారణకు మనవంతు బాధ్యతగా కృషిచేయాలన్నారు. యువతలు మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని, కట్టు బొట్టు మాట, గుడి బడి నుండే మార్పు మొదలవ్వాలని, అందుకోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గా వాహిని కన్వీనర్ బొల్లు ఝాన్సీ, విశ్వహిందూ పరిషత్ మాతృ మండలి సభ్యులు గజ్జెల అలివేలు, జక్కా జ్యోతి, ఇందిర, మంజుల, కవిత, సుజాత, శ్రీవాణి తదితర మహిళలు పాల్గొనగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, బచ్చు బాలనారాయణ, కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, యెలసాని రాంబాబు, పట్టణ అధ్యక్షులు అంబటి బాలరాజు, ఉపాధ్యక్షులు తాడూరి సంతోష్ రాజ్, సుల్తాన్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కుందారపు బైరునాథ్, రాజేశ్వర్ భార్గవ, పోచన్న, యాదగిరి రెడ్డి, భజరంగ్ దల్ అనిల్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోరిన విధంగా సమాచార హక్కు చట్టం క్రింద సమాధానం అందించాలి

### 30 రోజుల లోపు సమాచారం ఇవ్వాలి

### జాప్యం చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయి

### సమాజంలో జవాబుదారీ తనం పెరుగుతుంది

### తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి




జనగామ జిల్లా కలెక్టర్ లో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ జి. చెంద్రశేఖర్ రెడ్డి

జనగామ, ఆగష్టు 07 (నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ల ఆధ్వర్యంలో గురువారం సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం ను రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అంతకుముందు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, మొహిసిన పర్వీన్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్ల కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ డి.సి.పి.రాజమహేంద్ర నాయక్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ లు పూల బోకేలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వన మహొత్సవం ను పురస్కరించుకొని మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు కోరిన విధంగా సమాచారం అందించాల్సి ఉంటుందన్నారు. ఆర్టిఐ క్రింద ప్రజలు కోరిన సమాచారం అందించుటలో ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పరిచారు. సిబ్బంది ధైర్యంగా ఉండాలని ఆర్టిఐ కి భయపడరాదన్నారు. జాప్యం చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని 30 రోజు గడువు ఉంటున్నందున ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు. తక్కువ సమాచారం ఉంటే త్వరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలో జవాబుదారీ తనం పెంచేందుకు పారదర్శకత తో పనిచేసే విధంగా సమాచార హక్కు చట్టం రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రిజిస్టర్ లను నిర్వహించాలన్నారు అదే విధంగా మూడు నెలలకు ఆరు నెలలకు ఇచ్చే నివేదికలను నిర్ణీత సమయానికి అందజేయాలన్నారు. ప్రజలు అందించిన దరఖాస్తులు సమగ్రంగా చదివి అర్థం చేసుకోవాలని, తెలియని విషయాలను తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

### సిఐటియుజిల్లా అధ్యక్షుడు ఏ. వెంకటస్వామి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7(నమస్తే ఉదయం) మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన పట్టణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దశాబ్దాలుగా పుర ప్రజలకు సేవలు చేస్తున్న మున్సిపల్ వర్కర్లను పర్మినెంట్ చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం తగదన్నారు. మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, పర్మనెంట్ చేసేదాకా కనీసం వేతనం 26,000 అమలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేయకుండా ప్రభుత్వం కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నదని విమర్శించారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్నదని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు కేటగిరీల వారి వేతనాలు చెల్లించాలని పోరాటం చేస్తున్న ప్రభుత్వ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో మున్సిపల్ కార్మికులకు పిఎఫ్ ను కార్మికుల ఖాతాలో సక్రమంగా జమ చేయడం లేదని, ఈఎస్ఐ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో పిఎఫ్ సక్రమంగా కార్మికుల ఖాతాలో జమ చేయడం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న యూనిఫామ్, సబ్బులు, నూనెలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికార యంత్రాంగం స్థాయిలో ఉన్న సమస్యలను సైతం సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచడం సరి కాదన్నారు. అనంతరం పట్టణ మున్సిపల్ గౌరవాధ్యక్షుడుగా ఉప్పేర్ నరసింహ, అధ్యక్ష కార్యదర్శులుగా శివ. హెచ్.రవి ఉపాధ్యక్షులుగా లతో నూతన పట్టణ కమిటీని 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం)జిల్లా అధ్యక్షులు ఘట్టన్న కోశాధికారి మహేష్ కుమార్ సువార్తమ్మ, యశోదమ్మ తిరుపతమ్మ కార్మికులు రాజు అబ్బులు తదితరులు పాల్గొన్నారు.



భవాని కాలనీలో మొక్కలు అందజేసిన అధికారులు

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

### బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్,

### వనమహొత్సవం - మొక్కల పంపిణీ కార్యక్రమం

బండ్లగూడ, ఆగస్టు 7(నమస్తే ఉదయం) పట్టణాలలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నిర్మూలించడానికి కాలనీవాసులు ప్రతి ఒక్కరు తమ కాలనీలలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా వనమహొత్సవం సందర్భంగా బండ్లగూడ జాగీర్ 8వ వార్డులోని భవానీ కాలనీలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, రెవెన్యూ అధికారి శివకుమార్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత పాటించి పచ్చదనాన్ని పెంపొందించి కాలుష్య నివారణకు తోడ్పాటున అందించాలని కాలనీవాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ గీత, రాజు, వనజ, జవాన్ సురేష్ , మున్సిపల్ సిబ్బంది , కాలనీ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలనీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు, కాలనీ అధ్యక్షుడు అశోక్ కుమార్ , మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.






## సాహెబ్ నగర్ పాఠశాలలో ఔషధ మొక్కలు నాటిన అటవీశాఖ అధికారులు

### కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం


వనస్థలిపురం, ఆగస్టు 7(నమస్తే ఉదయం) పాఠశాల విద్యాశాఖ , కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా సాహెబ్ నగర్ పాఠశాలలో ఔషధ మొక్కలు నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవి దినేష్ అధ్యక్షతన రిటైర్డ్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ ఉద్దీన్ ఆధ్వర్యంలో 20 రకాల ఔషధ మొక్కలతో పాఠశాల ఆవరణంలో ఔషధ తోట ఏర్పాటు చేశారు. అనంతరం స్పెషల్ గెస్ట్ గా విచ్చేసిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి , కార్పొరేటర్ లచ్చి రెడ్డి , ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కస్న హాజరై పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ... కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ గత 15 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న, చేపడుతున్న కార్యక్రమాలను ఉద్దేశించి అభినందించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎర్త్ క్లబ్ ప్రశంసనీయమని, అందులో భాగంగా పాఠశాలలోని ఎనిమిది మంది విద్యార్థులను ఎర్త్ లీడర్స్ గా ఎంచుకొని వారిని పర్యావరణ పరిరక్షణ కోసం చిన్న వయసు నుండి అవగాహన కార్యక్రమం చేస్తూ వారిని పుడమి నాయకులుగా ముందుకు నడిపించే కార్యక్రమం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎర్త్ లీడర్స్ భూమిక, విద్యా, తులసి,రిషికా, అనిత, సతీష్, డేవిడ్, అనికేత్,మెంటార్ టీచర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ రజనీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా కలెక్టర్

## ఘనంగా జరిగిన తెలంగాణ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలు

జనగామ, ఆగష్టు 07(నమస్తే ఉదయం): జనగామ పట్టణంలోని మినీ స్టేడియం ధర్మ కంచలో జావిలిడే, కిడ్స్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు వచ్చే ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాయని, 2% పొజిషన్ కూడా ఉపయోగపడుతుందని , ప్రతి ఒక్కరు విధిగా ఆటల్లో పాల్గొని శారీరక ఆరోగ్యం పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా యంత్రాంగం సహకరించిందని ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు చేయడానికి మాకు ఇది ఒక ఉత్సాహం లాంటిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి బైరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, తెలంగాణ క్రీడల నిర్వహణ కార్యదర్శి పగడాల వెంకటేశ్వర్ రెడ్డి , అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ గౌడ్ జనగామ జిల్లా అదర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ , కోశాధికారి ఆవుల అశోక్, నిర్వహణ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కిరణ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు సుగుణాకర్, హనుమంతరావు గజ్జెల్లి రాజు, కిష్టయ్య, గౌర్సింగ్ ఆడెపు శ్రీనివాసు, పాండ్యా, నాగరాజు, కొద్దూస్, దిలీప్, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.




జాతీయ చేనేత సంస్థ దినోత్సవం సందర్భంగా నేతన్న భద్రత కోసం కోటి 20 లక్షల చెక్కును విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్

## చేనేత రంగం మనసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం

### చేనేత వస్త్రాలను ధరిస్తూ ప్రాధాన్యత ను చాటుదాం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ, ఆగష్టు 07 (నమస్తే ఉదయం): జిల్లా లోని జనగామ మున్సిపల్ కార్యాలయంలో ఆగష్టు 7జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం ఆగష్టు 7 న మనం జాతీయ చేనేత దినోత్సవం ని జరుపుకుంటామని, 1905లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, ఈ రోజు భారతీయ చేనేత పరిశ్రమలో పని చేస్తున్న లక్షలాది కార్మికుల కృషికి, నైపుణ్యానికి ప్రోత్సాహం అందిస్తూ ముందుకు పోతున్నామన్నారు భారతదేశపు చేనేత రంగం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపమని, గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పిస్తూ, స్వావలంభనకు మార్గం వేసే ఈ రంగం, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మనమందరం చేనేత వస్త్రాలు ధరించి చేనేతను ప్రోత్సహించాలన్నారు నేతన్నల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు చౌడేశ్వరి జిల్లాలోని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సమాచార హక్కు చట్టం క్రింద వచ్చిన పెండింగ్ దరఖాస్తు లను పరిష్కరిస్తున్న రాష్ట్ర సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి

## 36 పెండింగ్ కేసులను పరిష్కరించిన సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి

జనగామ, ఆగష్టు 07(నమస్తే ఉదయం): జిల్లాలో పర్యటించిన సమాచార కమిషనర్ సమాచార హక్కు చట్టం క్రింద దరఖాస్తు చేసుకున్న వాటిని కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జనగామ ఆర్డీఓ గోపిరామ్ ఆధ్వర్యంలో సమగ్రంగా పరిశీలించి వివిధ శాఖలకు చెందిన పెండింగ్ లో ఉన్న 36 దరఖాస్తులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిణి అంబికా సోని, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి రాణాప్రతాప్, బి.సి.అభివృద్ధి అధికారి రవీందర్, ఎస్సి అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి.మాధవిలత, లు లైజన్ అధికారులుగా వ్యవహరించగా ఆయా విభాగాలకు చెందిన పౌర సమాచార అధికారులు, పిటిషన్ దారులు సహకరించగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు పరిష్కారమయ్యాయి.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733